
https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం/జనవరి/8/2023
https://vijayamdaily.com




# పాలేరు రేసులో.. 'ఆ ఇద్దరు'

-వ్యూహాత్మకంగా తెరపైకి వచ్చిన ఆ పేర్లు
-కసరత్తు చేస్తున్న నాయకత్వం -ఇంతకు ఎవరు..?

## -పొంగులేటి వ్యూహామేంటి..? పార్ట్ -3



(పెంద్ర అంజయ్య, కూసుమంచి-విజయంన్యూస్)
అందరి చూపు పాలేరు వైపే.. ఎవరు ఊహించని పేర్లు.. ఎవరు గ్రహించని వారు తెరపైకి వస్తున్నారు.. పాలేరు నుంచి పోటీకి మేము సైతం అంటూ కాలుదు వ్వుతున్నారు.. ఇప్పటికే రేసులో ఉన్న వారికంటే గత కొద్ది సంవత్సరాలుగా సడిసప్పిడి లేని నాయకుల పేర్లు తెరమీదకు వస్తు న్నాయి.. ఉన్నట్లుండి ఆ పేర్లు తెరమీదకు వస్తుండటంతో తెలంగాణలోనే పాలేరు నియోజకవర్గం హాట్ పేవరేట్ మారింది.. దీంతో పాలేరు నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకు మలుపుతిరు గుతున్నాయనే చెప్పాలి... ఎవరు ఊహించని ట్విస్ట్ లు పాలేరుకు స్వంతమవుతున్నాయి.. గత ఆరు నెలల క్రితం ఎవరు ఊహించని విధంగా షర్మిళ పాలేరు ప్రజలందరికి షాక్ ఇస్తే.. ఇంకోందరు నాయకులు షాకులమీద షాకులిస్తున్నారు.. 'నేను సైతం అంటూ' పాలేరులో పోటీకి సై అంటూ ట్విస్ట్ ఇస్తుండటం గమనర్హం.. ఇక ఎవరు ఊహించని విధంగా మరో నేత పేరు తెరపైకి రాగా, మరో మహిళ నేత పేరు కూడా తె పైకి వచ్చింది.. రాష్ట్ర





మిగతా 2లో..

## డా జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# మెగా జాబ్ మేళా




భద్రాద్రి కొత్తగూడెం జనవరి7 ( విజయం ప్రతినిధి )
స్థానిక నిరుద్యోగ యువత నుండి,ప్రజలు,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ విభాగాలు,ముఖ్యంగా విద్యా విభాగం నుండి ఎంతో ఆసక్తి, ఉత్సాహం 74 కంపెనీలు,148 మంది ప్రతినిధులు (ఉద్యోగం ఇవ్వడానికి) పాల్గొన్నారు. 7470 మంది నిరుద్యోగులు ఉద్యోగం కోసం నమోదు చేసుకోగా 2700 మంది అభ్యర్థులు వివిధ కంపెనీల నుండి నేరుగా నియామక పత్రాలు పొందారు. కనీస వేతనం 12వేల కాగా అత్యధిక వేతనం 35 వేల వరకు ఉద్యోగాలు పొందారు. కనీస విద్యార్హత లేని వారికి, దివ్యాంగులకు కూడా ఉద్యోగాలు ఇచ్చే సదుద్దేశం తో వారికి ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేసి ...దివ్యాంగుల కు, 13 మంది ఏ విద్యార్హత లేని 120 మందికి ఉద్యోగాలు. ఇచ్చారుఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులు కొత్తగూడెం చరిత్ర లో కనీ వినీ ఎరుగని విధంగా ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళా పట్ల

మిగతా 3లో..



## ప్రభుత్వ విద్యను మెరుగుపరచడమే
# ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వం విద్యారంగంలో
విన్నూత మార్పులు తీసుకొచ్చింది
-రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్ కుమార్
-మధిర నియోజకవర్గంలోరూ. 7.74 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి



2లో..

## రాజీ ప్రయత్నాల ద్వారా కేసులను పరిష్కరించాలి



జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస్

ఖమ్మం, జనవరి 7(విజయంన్యూస్):
రాజీ ప్రయత్నాలు మొదట ఆ తర్వాతే తీర్పులని, రాజీకి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. ఫిబ్రవరి 11న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సన్నాహక చర్యల్లో భాగంగా శనివారం జిల్లా న్యాయమూర్తి, పోలీసు అధికారులు న్యాయమూర్తులు, ఆర్థిక సంస్థల ప్రతినిధులతో జిల్లా కోర్టులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

మిగతా 3లో..

# 'పాలేరు' రేసులో 'ఆ ఇద్దరు'



(మొదటిపేజీ తరువాయి)

.రాజకీయాల్లోనే సంచలన నాయకుడిగా పేరుగాంచిన ఓ నేత ఆ ఇద్దరికి భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది.. అందులో భాగంగానే సంక్రాంతి తరువాత సంచలన ప్రకటనలు ఉండే అవకాశం కనిపిస్తోంది.. పాలేరుకు సై అంటున్న ఆ ఇద్దరు ఇప్పటికే తెరవెనక ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు.. వాళ్ల అభిమానులు, కలిసి పనిచేసిన వారితో చర్చలు జరుపుతున్నట్లుగా కనిపిస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత కీలక నియోజకవర్గం 'పాలేరు నియోజకవర్గం'. ప్రస్తుత పరిస్థితిల్లో సంచలనాలకు నిలయంగా మారింది. రాష్ట్రంలో ఉన్న కీలక నేతలందరి పాలేరు వైపు చూస్తుండటంతో ఆ నియోజకవర్గం చాలా హాట్ గురూ అన్నట్లుగా మారింది.. అధికార పార్టీ నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టిక్కెట్ వచ్చిన రాకపోయిన పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించి ఆయన ప్రచారంలో నిమగ్నమైయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఇప్పటికే టిక్కెట్ నాదే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.. కాగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాలేరు వైపు కన్నేశారు.. ఆయన పరిస్థితి అటుఇటుగా ఉంటే పాలేరులో పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు.. ఇదంతా ఒక ఎత్తు అయితే వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రకటించడం గమనర్హం. ఆమె ప్రకటన ఎవరు ఊహించలేదు. ఇక బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పాలేరు నుంచి పోటీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ నాయకత్వం, బహుజన యువకులందరు ప్రవీణ్ కుమార్ ను ఇక్కడ నుంచి పోటీ చేయాలని కోరుతున్నారు.. ప్రజాశాంతి పార్టీ అధినేత కే.ఏ.పాల్ కూడా పాలేరులో పోటీ చేసే అవకాశాలున్నాయి.. వీరిద్దరు ఇప్పటి వరకు ప్రకటించలేదు. అయితే ఇప్పుడు మరో రెండు పేర్లు తెరపైకి అకస్మికంగా వచ్చాయి.. వారిద్దరిలో ఎవరినో ఒకర్ని ఇక్కడ పోటీ చేయించాలని వారి రథసారథి భావిస్తున్నట్లు తెలుస్తోంది.. కచ్చితంగా వారిద్దరిలో ఎవరికో ఒకరికి చోటు, సీటు దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.. ఇప్పటికే ఆ నేత వారికి సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది..

### ఇంతకు వారేవ్వరో..? ఏ పార్టీ నాయకులో..చూద్దాం..?

పాలేరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు నేతలు అనూహ్యంగా రంగంలోకి వచ్చారు. అందులో ఒకరు మహిళ నేత మద్దినేని బేబి స్వర్ణకుమారి, మరోకరు సీనియర్ నాయకుడు రామసహాయం నరేష్ రెడ్డి.. వీరిద్దరు పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండలం వాసులే. రామసహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన వారు కాగా, మద్దినేని బేబి స్వర్ణకుమారి తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వారు. అయితే వీరిద్దరు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన వారే కావడం, అంతే కాకుండా 2014 ఎన్నికల్లో ఇద్దరు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచి ఓటమి చెందిన వారు కావడం గమనర్హం. నరేష్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడిగా ఎదిగారు. సర్పంచ్ గా, ఎంపీటీసీ, సోసైటీ చైర్మన్ గా పనిచేశారు. ప్రస్తుతం బీరోలు సోసైటీ చైర్మన్ గా పనిచేస్తున్నారు. ఆయన తిరుమలాయపాలెం మండలంలోని అత్యంత కీలక వ్యక్తి. ఆయన వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి వైసీపీ పార్టీలో చేరారు. 2014 కంటే ముందుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఎక్కువ శాతం రాజకీయాలకు ప్రీయార్టీ కల్గించడం.. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడుతుండటంతో తెలంగాణ వాధిగా నరేష్ రెడ్డి వైసీపీ పార్టీని వీడి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తరువాత తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా పనిచేస్తుండగా పాలేరు ఉప ఎన్నిక రావడంతో ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరారు. తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న నరేష్ రెడ్డి, ప్రస్తుతం పొంగులేటిశ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా మారిపోయారు.

### రెండు ఎన్నికల్లో పోటీ చేసిన స్వర్ణకుమారి

మద్దినేని బేబి స్వర్ణకుమారి ప్రభుత్వ అధికారిగా జీవితాన్ని ప్రారంభించి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అదినేత చంద్రబాబు నాయుడి హాయంలో తొలిసారిగా రాజకీయ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం 2004 ఎన్నికల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన స్వర్ణకుమారి రేణుక చౌదరి చేతిలో ఓటమి చెందారు. అనంతరం ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సోసైటీకి చైర్మన్ గా పని చేసిన స్వర్ణకుమారి 2014 ఎన్నికల్లో పాలేరు అసెంబ్లీకి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తరువాత నామా నాగేశ్వరరావుతో కలిసి పనిచేశారు. 2018 వరకు తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్ చార్జ్ గా పనిచేసిన స్వర్ణకుమారి, ఆ తరువాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావును ఓడించేందుకు కందాళ ఉపేందర్ రెడ్డితో కలిసి ఊరూరా తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం 2019 పార్లమెంట్ ఎన్నికల సమయంలో నామా నాగేశ్వరరావు టీడీపీని వీడి టీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయనతో పాటు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొద్ది రోజుల పాటు నామా నాగేశ్వరరావుతో కలిసి ఉన్న స్వర్ణకుమారి, ఆ తరువాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు చేరారు. ఆ తరువాత రాజకీయ పరిణామాలు మారిపోతున్న తరుణంలో ఆమె రేసులోకి రావడం గమనర్హం.

### పాలేరు రేసులో ఆ ఇద్దరు

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నమ్ముకుని ఆయనతో పాటు కలిసి తిరుగుతున్న రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని బేబి స్వర్ణకుమారి ఇద్దరు పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల రేసులోకి అనూహ్యంగా వచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అతి త్వరలోనే పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీజేపీ పార్టీ లేదంటే వైసీపీ, కాలం కలిసివస్తే



కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలు లేకపోలేదు. మహాశివరాత్రి తరువాత ఆయన పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయనతో పాటు ఆయనను నమ్ముకుని పనిచేస్తున్న నాయకులను కూడా ఆయా నియోజకవర్గాలకు అభ్యర్థులుగా నియమించాలని నిర్ణయించి పొంగులేటి ఇప్పటికే ఆయా నియోజకవర్గాలను అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. సత్తుపల్లికి మట్టా దయానంద్, ఇల్లందుకు కోరం కనకయ్య, అశ్వరరావుపేటకు ఆదినారాయణ, పినపాకకు పాయం వెంకటేశ్వర్లు, మధిరకు కోటా రాంబాబులను ఎంపిక చేసిన ఆయన పాలేరు నియోజకవర్గానికి రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని బేబి స్వర్ణకుమారిలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక ఖమ్మం నియోజకవర్గానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోటీ చేయాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పాలేరుకు ఇద్దర్ని ఎంపిక చేయడానికి ప్రధాన కారణాలున్నాయి. ఖమ్మం నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోటీ చేస్తే పాలేరుకు మరో రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే స్వర్ణకుమారిని ఎంచుకున్నట్లుగా తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం సిప్ట్ అయితే నరేష్ రెడ్డిని ఎంచుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. ఇందులో రాజకీయ వ్యూహం కూడా ఉంది. బీజేపీ పార్టీలో చేరితే కొత్తగూడెం నుంచి ఇప్పటికే కోనేరు చిన్ని కొత్తగూడెంలో ఎప్పటి నుంచో ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా పోటీ చేసి ఓడిపోయారు. ఈ క్రమంలో ఆయన్ను కాదనలేము అందుకే కొత్తగూడెం బీసీ, ఖమ్మం రెడ్డి, పాలేరు కమ్మ అన్నట్లుగా ఉంటుందని అనుకుంటున్నారు. లేదంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ కానీ, కాంగ్రెస్ లో కానీ చేరితే కొత్తగూడెంకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫ్ట్ అయ్యి, పాలేరు నుంచి నరేష్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ విషయాన్ని ఆయన అత్యంత సన్నిహితులతో చర్చించినట్లు తెలుస్తోంది. మద్దినేని బేబి స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డిలు ఇద్దరు స్థానికులు కావడంతో కలిచివచ్చే అవకాశాలు ఉందని పొంగులేటి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా అనేక రకాలుగా రాజకీయ వ్యూహంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తోంది. మొత్తానికి పాలేరు నియోజకవర్గంలో బడాబడా నేతలు రేసులోకి వస్తున్న నేపథ్యంలో వీరి పేర్లు తెరపైకి రావడం అనూహ్యంగా వారిపేర్లను తీసుకరావడం పట్ల పాలేరు నియోజకవర్గ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో ఎవరు పాలేరు కు కింగ్ అవుతారో..?

## ప్రభుత్వ విద్యను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం



(ఖమ్మం ప్రతినిధి/మధిర/ఎర్రుపాలెం-విజయంన్యూస్)

తొలిమెట్టు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలోకి వెళ్లాయని, మౌళిక వసతులను కల్పించడంతో పాటు శాశ్వత పరిష్కారలను గుర్తించి పనులు చేయించి కార్పోరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగు పడేలా చేస్తున్నామని రాష్ట్ర రవానా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు చేశారు. శనివారం మంత్రి ఎర్రుపాలెం మండల కేంద్రంలో రూ.1.54 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను, ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ.1.50 కోట్లతో నిర్మిచిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. బనిగండ్లపాడు గ్రామంలో రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠాశలలో రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. బనిగండ్లపాడు గ్రామంలో రూ.2.81కోట్లతో నూతనంగా నిర్మించనున్న బనిగండ్లపాడు నుండి తక్కెళ్ళపాడు గ్రామం వరకు నిర్మించనున్న బ్లాక్ టాప్ (బిటి) రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ సెంటర్లో దివంగత మాజి మంత్రి శీలం సిద్దా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిడిచిన ఎనిమది సంవత్సరాలుగా విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకు రావడం జరిగిందని కస్తూరీబా గాంధీ విద్యాలయాల్లో, గురుకులాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో మౌళిక వసతులు కల్పించి మెరుగైన విద్యను అందించడం జరిగిందన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కంపౌండ్ వాల్స్, నీటి సౌకర్యంతో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కలర్స్, విద్యుత్ పనులు, కంప్యూటర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 5 వ తరగతి వరకు ఇంగ్లీషు మాధ్యమంలో బోధన జరుగుతుందన్నారు. లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ను అందించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో బి.టి. రోడ్లు నిర్మించుకొని మండల కేంద్రాలు, పట్టణాలకు అనుసందానం చేయడంతో పాటు రహదారి వ్యవస్థను మెరుగుపర్చుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, మండలిశాసనసభ్యులు తాతా మధు సూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా రైతు బంధు అధ్యక్షులు వెంకటేశ్వర్రావు, జడ్పీ.టి.సి కవిత, ఎమ్.పి.పి. శిరీష, ఎస్.ఇ. ట్రాన్స్ కో సురేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, తహసీల్దార్ తిరుమలా చారి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పై కందాళ చర్చకు సిద్ధమా..?

**తమ్మినేని పార్టీ ఎప్పుడో టీఆర్ఎస్ తీసుకుంది**

**బూత్ కమిటీల సమ్మేళనంలో బీజేపీ కిసాన్ మోర్చా**

**రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**





**(కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పై ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా...? అని బీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సవాల్ చేశారు. శనివారం పాలేరు అసెంబ్లీ లో బీజేపీ ఎక్కడఉన్నది అని విమర్శించే వారికి పోలింగ్ బూత్ కమిటీ ల సమ్మేళనం సమాధానమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వర్చువల్ పద్ధతి లో ఆ పార్టీ నిర్వహించిన పోలింగ్ బూత్ కమిటీ ల సమ్మేళనం లో పెద్ద సంఖ్యలో హాజరై న బీజేపీ ప్రతినిధుల ను ఉద్దేశించి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మతతత్వ బీజేపీ ని అడ్డుకుంటామంటూ మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి స్వంత గ్రామం తెల్దారుపల్లి నుండి బీజేపీ సభ్యులు ఈ సమ్మేళనం లో పాల్గొన్నారనే విషయం గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ గా పేరు మార్చుకున్న తెరాస తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు మరచి కుటుంబ అవినీతి పాలన చేస్తున్నదని ఆయన ఆరోపించారు. పాలేరు లో కాంగ్రెస్ నుండి పార్టీ పిరాయించి తెరాస లో చేరిన కందాల ఉపేందర్ రెడ్డి పాలేరు లో ఆయన చేసిన అభివృద్ధి ప్రజల సమక్షంలో చర్చకు రావాలన్నారు. నరేంద్ర మోదీ డబల్ ఇంజెన్ సర్కారు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని. మనం కష్ట పడి పని చేయాలన్నారు. కార్యక్రమం కు వివిధ పోలింగ్ బూత్ ల నుండి హాజరై న ప్రతినిధుల తో పార్టీ ఆన్ లైన్ నెంబర్ కు మిస్డ్ కాల్ చేయించి. వారి వివరాలు నమోదు చేయించారు. కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వర్చువల్ పద్ధతి లో మాట్లాడారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. పాలేరు ఎప్పుడు లేని విదంగా పోలింగ్ బూత్ కమిటీల సమావేశంలో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రతినిధుల తో విజయవంతం కావడం తో పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సమ్మేళనం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేంద్ర రావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శులు హతీయ నాయక్, వీరభద్రం,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఆనంతు ఉపేందర్ గౌడ్, %ంఎ% మోర్చా జిల్లా అధ్యక్షులు సుదర్శన్, బీజేపీ మండలాల అధ్యక్షులు బట్టు నాగ రాజు, బొడ్డుపల్లి ప్రసాద్, మల్లా రెడ్డి, మన్నే కృష్ణా రావు, షరీఫ్ ఉద్దీన్, సత్తి నాగరాజు, గోపి, సందీప్ రెడ్డి, నల్లమస శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# సాంఘీక శాస్త్ర విభాగంలో జిల్లాస్థాయిలో లోకేష్ ప్రతిభ

**అభినందించిన మల్లేపల్లి,కూసుమంచి ఉపాధ్యాయులు**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలంలోని మల్లేపల్లి ఉన్నతపాఠశాలలో చదువుకుంటున్న గట్టుసింగారం గ్రామానికి చెందిన మునిగంటి లోకేష్ సాంఘీక శాస్త్ర విభాగంలో జిల్లా స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబర్చాడు. ఇటీవలే కూసుమంచి మండలం లో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో మండలంలో మొదటి స్థానం సాధించాడు.అనంతరం జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైయ్యాడు. ఈనెల 7న ఖమ్మంలోని రిక్క బజార్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ప్రతిభాపరీక్ష నిర్వహించారు. దానిలో భాగంగా లోకేష్ అద్భుతమైన ప్రతిభ కనబర్చడంతో నిర్వాహకులు, జిల్లా అధికారులు లోకేష్ కు నగదు మెమొంటు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో రిక్క బజార్ హై స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, వీరస్వామి, మల్లేపల్లి హై స్కూల్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు రవి, జిల్లా స్థాయి ఉపాధ్యాయులు అందరూ పాల్గొని లోకేష్ ని అభినందించారు.ఈ



సందర్భంగా లోకేష్ తండ్రి మనుగంటి రాములు మాట్లాడుతూ తన కుమారుడు జిల్లా స్థాయి సాంఘీక శాస్త్రంలో అద్భుత ప్రదర్శన కనబర్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన విద్య నేర్పుతూ, ఆయనకు తోడ్పాటును అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మారుతున్న హరిదాసులు

**ఏన్కూరు, జనవరి 7 (విజయం న్యూస్)**

కాలానికి తగినట్లుగా హరిదాసులు మారుతున్నారు. ధనుర్మాసం రాగానే ముందుగా మన ఇంటి ముంగిటికీ వచ్చే అతిథి హరిదాసు. హరిలోరంగ హరి అంటూ ఊరూరా, వీధి వీధికి తిరుగుతూ హరి కీర్తనలు వినిపిస్తారు. ప్రాచీన సాంప్రదాయాన్ని తెలియ చేస్తారు. ఈ ఆధునిక కాలంలో క్రమేణా ఆదరణ తగ్గిపోతున్నది. సంక్రాంతి పండుగకు అతిథి లాగా వచ్చే వీరు కాలానికి తగినట్లుగా మారుతున్నారు. తలపై అక్షయపాత్ర, భుజం మీద తంబురా, చేతిలో చిడతలు , కాళ్లకు గజ్జెలు , కాషాయ వస్త్రాలు ధరించి హరి కీర్తనలు



పాడుతుంటారు. వీరికి రాను రాను ఆదరణ అంతంత మాత్రంగానే కనిపిస్తున్నది. నాడు వీరు హరి కీర్తనలతో పల్లెలు సందడిగా ఉండేవి. నేడు ఆ విధానాలు అక్కడక్కడ మారిపోతున్నది. ప్రస్తుతం జీవన విధానం మారిపోతున్నది. ద్విచక్ర వాహనంపై అక్షయపాత్ర పెట్టుకొని, వాహనాన్ని నడుపుతూ చేతిలో చిడతల వాయిస్తూ హరి కీర్తనలు చిన్న మైకులో ఏర్పాటు చేసి ఊరోరా తిరుగుతున్నారు. చూశారా ఎలా మారిపోతున్నదో......



## నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు



**ఏన్కూరు, జనవరి 7 (విజయం న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర పాలకులు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్ర బాబు, జాగర్లమూడి రంజిత్ కుమార్ అన్నారు. శనివారం ఏన్కూరులో జరిగిన వైరా నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తూ, దేశంలో శాంతి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. వైరా నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలమైన శక్తిగా ఎదగాలని కోరారు. ఈ సమావేశంలో చాంద్ పాషా, నాగుల్ మీరా, మద్దోజు శ్రావణ్, కోటి, అఖిల్, రాంబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**ఏన్కూరు, జనవరి 7 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి రాందాస్ కోరారు. శనివారం తిమ్మారావుపేట హైస్కూల్లో మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ నెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ కుమారి, సుధాకర్ రావు, రామ్ చంద్, శోభన్, సోమ్లా నాయక్, నాగేశ్వరరావు, స్వర్ణకుమారి, రవి, బిక్షంతోపాటు తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని సన్మానించిన సర్పంచ్ లక్ష్మీ.

**తల్లాడ జనవరి 8 విజయం న్యూస్:**

తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, కుర్నవల్లి సర్పంచ్ ఐలూరి లక్ష్మి సన్మానించారు. గురువారం రాత్రి మంత్రి కుర్నవల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వారు పుష్పగుచ్ఛం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు ఐలూరి శివారెడ్డి,తదితరులు ఉన్నారు.



# మేలురకమైన పశు సంపద అవసరం

**మేలు రకమైన పశు సందప పెంపునకు**
**రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు**
**సాంకేతిక పద్ధతుల్లో కృత్రిమ గర్భధారణ ప్రధానమైంది**
**రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని డి.ఎల్.డి.ఏ జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ ఆఫీస్ ప్రాంగణంలో ఎర్పాటు చేసిన జాతీయ కృత్రిమ గర్భధారణ - ఆధునిక సాంకేతికత, నిపుణుల సదస్సులో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మంత్రితో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్లు పాల్గొన్నరు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. పశువుల ఉత్తమ జన్యు లక్షణాలను అభివృద్ధి చేసి పాలఉత్పత్తిని పెంచడంతో పాటు, మేలురకమైన పశు సంపద పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒంగోలు, ముర్రా, జెర్సీ ఆంబోతుల నుంచి వీర్యాన్ని సేకరించి స్థానిక ఆవులు, గేదెల్లో ప్రవేశపెట్టి ఉత్తమ లక్షణాలు గల పశుసంతతిని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న పశువులను ఈ పరిజ్ఞానంతో సంకరజాతి పశువులకు ధీటుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తోందని, ఒంగోలు, ముర్రా, జెర్సీ ఆంబోతుల వీర్యాన్ని వినియోగిస్తుండటంతో పశువుల్లో జన్యు లక్షణాలు అభివృద్ధి చెంది మూడు తరాల తర్వాత అవి పూర్తిస్థాయి సంకరజాతి లక్షణాలను పులుముకుంటాయని నిపుణులు పేర్కొంటున్నారని వివరించారు. జిల్లాలో గోపాల మిత్రలతో పాటు శాఖపరంగా పశువైద్యులు పెంపకదరులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పాడి పశువుల్లో జన్యు లక్షణాల



మెరుగుదలకు అనుసరించే సాంకేతిక పద్ధతుల్లో కృత్రిమ గర్భధారణ ప్రధానమైందని, అత్యుత్తమ లక్షణాలు కలిగిన దున్నపోతులు, ఆంబోతుల నుంచి వీర్యాన్ని సేకరించి ద్రవరూప నత్రజని కంటైనర్లలో నిల్వ ఉంచుకుని వాటిని మేలైన వాటికి వినియోగించడం మంచి చర్య అన్నారు. మేలుజాతి ఆంబోతుల వీర్యాన్ని స్థానిక పశువుల్లో ప్రవేశపెట్టడం ద్వారా మేలు జాతి పశు వులు అభివృద్ధి అవుతాయని, దీని ద్వారా స్థానిక పశువుల్లో కూడా మేలు జాతి లక్షణాలు పెంపొందింపజేయవచ్చు అని అన్నారు. పశువుల్లో వచ్చే వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చునని పశువైద్యులు చెబుతున్నారని, మేలు జాతి దూడలు పుట్టేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. దీని వల్ల రైతులకు పాల ఉత్పత్తిలో, వ్యవసాయంలో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. సదస్సులో ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పశు సంపదను గణీనియంగ పెంపొందించిపాడి రైతులు అవగాహన పెంపొందించేందుకు, వారి ఆర్థికాభివృద్ధి పొందే విధంగ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో డి.ఎల్.డి.ఎ. చైర్మన్ కె. నాగేశ్వరావు, మార్కుఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఇ. ఓ. డి.ఎల్.డి.ఎ.కిషోర్, డి.వి. అండ్. ఎఎలు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం డాక్టర్ వెనుమనోహర్, పురేందర్, వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కనకరత్నం, ఎమ్.పి.పి. పావని, జడ్.పి.టి.సి. కనకదుర్గ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు ని సస్పెండ్ చేయాలి





**తిరుమలాయపాలెం, జనవరి 7 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ సుబ్లేడు ఎక్స్ రోడ్డులో గల గిరిజన గురుకుల విద్యాలయంలో విద్యార్థిని చితకబాది న ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలి %ూణూఖ% ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే కర్కశంగా ప్రవర్తిస్తూ గాయాలయ్యే విధంగా కొట్టాడు గిరిజన గురుకుల విద్యాలయంలో చదువుతున్న గోల్ తండ గ్రామానికి చెందిన బానోత్ కార్తిక్ అనే విద్యార్థిని కేబుల్ వైరు తో వాతలు పడేవిధంగా కొట్టి చిత్రహింసలకు గురిచేసినా ఉపాధ్యాయుని పై చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని కోరుతూ డిమాండ్ చేశారు ఈ ఘటనపై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని తక్షణమే అధికారులు స్పందించాలని ఇలాంటి ఘటనలు మరోసారి జరక్కుండా చూడాలని విద్యార్థికి న్యాయం చేయాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు

## 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం



తిరుమలాయపాలెం, జనవరి 7 (విజయం న్యూస్) తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో గూడూరు లక్ష్మీకాంతయ్య కుటుంబాన్ని పరామర్శించి తెలంగాణ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షురాలు "వైయస్ షర్మిల" ఆదేశాలతో పార్టీ అధ్యక్షురాలు వ్యక్తిగత సలహాదారుడు నంద్యాల రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంతయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఆ కుటుంబానికి వైయస్సార్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## ఖమ్మం జిల్లా రానున్న రోజుల్లో కమలం జిల్లా....నంబూరి

కల్లూరు జనవరి07(విజయం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాసాయ జెండా ఎగరటం కాయం అని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు అన్నారు.తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా 119 నియోజకవర్గాల లో భూత్ స్థాయి కమిటీ ల సమావేశంలో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పర్చ్ వల్ మీటింగ్ ప్రారంభించారు. సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో ఐదు మండలాల్లో 289 పోలింగ్ బూత్ అధ్యక్ష ,కమిటీ ల సమావేశం లో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం కల్లూరు పట్టణంలో శనివారం నిర్వహించా రు.119 నియోజకవర్గ భూత్ స్థాయి అధ్యక్షలు,కమిటీల గురించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పర్చ్వల్ మీటింగ్ లో తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వ ర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మార్పులు జరగను న్నాయని,బిజెపి వైపు ఇతర పార్టీనాయకులు చూస్తున్నారని పార్టీలో చేరటానికి ముఖ్య నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదినియోజకవర్గా లు పార్టీని గెలిపించడానికి రాష్ట్ర పార్టీ, కేంద్ర పార్టీ కూడా ఆ ముఖ్య నాయకుడికి పూర్తి స్వేచ్ఛనిచ్చి పార్టీని కచ్చితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ జెండాఎగరవేయ డానికి ఖాయమన్నారు.ఈ పర్చ్ వల్ మీటింగ్లో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ వీర్రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ కనగాల వెంకటరామయ్య ,రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు, జిల్లా కార్యదర్శిలు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగ స్వామి, వేంసూర్ అధ్యక్షుడు పరస రాంబాబు ,పెనుబల్లి అధ్యక్షులు బుర్రి నరసింహారావు, కల్లూరు అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, తల్లాడ అధ్యక్షులు అడప వెంకట్ నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, ఈఊరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ.

**59 చెక్కులకు గాను.. రూ.60.20 లక్షల పంపిణి..**
**నేటి వరకు 4055 చెక్కులకు**
**రూ.17.10 కోట్లు పంపిణి..**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ చికిత్సల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కి ధరఖస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన 159 చెక్కులకు గాను రూ.60.20లక్షల విలువైన చెక్కులను ఖమ్మం వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. నేటి వరకు 4055 చెక్కులకు గాను రూ.17.10 కోట్లు పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, తద్వారా ఎందరో సామాన్యులు కూడా కొంత భరోసానిస్తుందని అన్నారు. ప్రజలందరికి పెద్ద కొడుకులా ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందిన వారందరికి ప్రభుత్వం తరుపున ఆర్థిక చేయూతనందిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ తదితరులు హాజరైయ్యారు.



# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### .ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



**మణుగూరు జనవరి 07 (విజయం న్యూస్):**
ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మణుగూరు ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కలమాపురం గ్రామంలో మండల లీగల్ సర్వీసు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చేతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... లేబర్ యాక్ట్, మనోవర్తి కేసులు, గృహ హింస కేసులు, చెక్కు కేసులు, ప్రామిసరీ కేసులు, యాక్సిడెంట్ కేసులు, చిటింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గురించి వివరించారు. కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పేకాట, కోడి పందేల కేసులలో ఎక్కువ మంది విద్యార్డులు ఉంటున్నారని అన్నారు. విద్యార్డులపై కేసులు ఉంటే వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతారని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫిబ్రవరి నెల 11 నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే లోక్ అదాలత్లు నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నదని ఆయన తెలిపారు. న్యాయస్థానాల్లో కొన్ని కారణాల వల్ల కేసులు పరిష్కరించడానికి ఎక్కువ జాప్యం జరుగుతుందనీ, దీనికితోడు వాది, ప్రతివాదులు కూడా కొన్ని సందర్భాల్లో పరిష్కారాలకు సుముఖంగా ఉండక కాలయాపన చేస్తుంటారని అటువంటి వారిని రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసుల పెండింగ్ సమస్యకు లోక్ అదాలత్ పరిష్కారమని అన్నారు. కోర్టుల్లో పెండింగులో వున్నకేసుల్లో ఎక్కువగా క్రిమినల్ కేసులేనని, వాటిలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, న్యాయ వాదులు మణుగూరు బార్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, గద్దల సాంబశివ రావు, పగిడిపల్లి సూర్యం, పోశం భాస్కరరావు, మధుసూదన్ రావు, కోర్ట్ కానిస్టేబుల్ ఆర్ కోటేశ్వరరావు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలను పట్టుకున్న బూర్గంపహాడ్ పోలీస్ లు



**బూర్గంపహాడ్, డిసెంబర్ 07(విజయం న్యూస్ )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణం లో శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసు వారిని గమనించి ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించగా వారిని పోలీస్ వారు వెంబడించి పట్టుకొని విచారించాగా వారు వాంకూడోత్ సాయి సారపాక గాంధీనగర్, చల్లా వెంకటేశ్వర్లు అన్నపురెడ్డిపల్లికి చెందినవ్యక్తులుగా గుర్తించారు వీరు ఇరువురు జల్సాలాకు అలవాటుపడి వారు గత సంవత్సరం మార్చిలో సారపాక రాజీవనగర్ నందు ఎవరూ లేని ఇంటిని చూసి ఇంటి తల్లాలు పగలు గొట్టి బంగారం వెండి వస్తువులు దొంగిలించరాని ఒప్పుకున్నారు.వీరు దొంగిలించిన వస్తువులను పోలీస్ వారు స్వాదినం చేసుకున్నారు వీటి విలువ సుమారు 4లక్షల రూపాయలు ఉంటుంది తథనాంతరం వీరిని రిమాండ్ కు తరలించారు వీరిని పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన బూర్గంపహాడ్ పోలీసులను ఉన్నతధికారులు అభినందించారు.

# జుజ్జులరావుపేటలో గోదాంను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ





**(కూసుమంచి-విజయంన్యూస్)**
కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో పీఏసీఎస్ కల్లూరిగూడెం సోసైటీ ఆధ్వర్యంలో రూ. 63 లక్షల వ్యయంతో నిర్మించిన 1000 ఎంటీ గోదామును పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ కురాకూల నాగభూషణం ప్రారంభించారు. ముందుగా జుజ్జులరావుపేటకు వచ్చిన కందాళ ఉపేందర్ రెడ్డికి గ్రామ సర్పంచ్ మందడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో హాజరై ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గోదామును పరిశీలించారు. గోదాముకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనార్థం కోసం గ్రామీణ ప్రాంతాల్లో గోదాములను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ బి.మల్లారెడ్డి, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీలు బానోతు సుజాత, మోదుగు వీరభద్రం, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, కూసుమంచి ఏడీఏ విజయచంద్ర, తదితరులు హాజరైయ్యారు.



## రోటరీ క్లబ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



బూర్గంపహాడ్, డిసెంబర్ 07(విజయం న్యూస్ )
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం రోటరీ క్లబ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో సారపాక గాంధి నగర్ లోని శ్రీ సత్య సాయి మోడల్ స్కూల్ , ముసల మడుగు లోని యం.పి.పి. స్కూల్, బూర్గంపాడు లోనీ జెడ్.పి.జీ.హెచ్.యస్ పాఠశాలలో మా ఈఎన్టి హాస్పిటల్ వారిచే శనివారం ఉచిత ఈఎన్టి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బషప్ ఘోష్ మాట్లాడుతూ రోటరీ సేవలో భాగంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 400 ల మంది విద్య విద్యార్థులకు ఉచిత ఈఎన్టి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టీ యస్ భాస్కర్ రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి డా.టి విజయ్ కుమార్, డా. అమృతా సింధు, షేక్ బాషా, సుధాకర్ రెడ్డీ,సాయి రామ్, సూర్య నారాయణ,కిషోర్, మర్దనా శ్రీను,కథర్ వలీ, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## 108 అంబులెన్స్ లో ప్రసవం

ఏన్కూర్. జనవరి 7 (విజయం న్యూస్) 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవించింది. ఇద్దరు మగ కవల పిల్లలు జన్మించారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏన్కూరు మండలం టిఎల్ పేట గ్రామానికి చెందిన నస్రిన్ అనే గర్భిణీకి పురిటి నొప్పులు వస్తున్నాయని 108 కి సమాచారం అందడంతో హుటా హుటిన 108 ఆ గ్రామానికి చేరుకొని గర్భిణి మహిళను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యంలో వైరా దగ్గర ఆ మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఎన్ రామారావు, అంబులెన్స్ పైలెట్ మోహన్ కృష్ణ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి ఈ ఆర్ సి పి డాక్టర్ చక్రవర్తి సూచనలతో సాధారణ కానుపు నిర్వహించగా ఆ మహిళ ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. తల్లి ఇద్దరు కవల పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా, ఉన్నారు. వారిని 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

